# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 5. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 6. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావ | ు. . . | రు. 150-00 | రు. 130-00 |
| 7. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 10. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 12. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 14. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 16. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 17. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 18. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 19. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 21. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 24. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 25. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 26. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 27. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 28. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 29. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 30. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 32. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 34. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 36. | మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 38. | కథావాహిని - 2011 | 21 మంది రచయితలు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 39. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 40. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 400-00 | రు. 300-00 |
| 41. | కపాల దుర్గం *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 42. | కథావాహిని - 2012 | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 43. | కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 44. | అగ్రహారం కథలు | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 45. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 46. | హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 48. | అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు *రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/-* అదనంగా జతచేసి ఎమ్.ఓ/ మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

"యద్భావం తద్భవతి"

ఇం.నెం. 1-9-286/2/P - (ఆంధ్రమహిళాసభ ఎదురుగా)
విద్యానగర్, హైదరాబాద్ - 500044

రచన
ఇంటింటిపత్రిక

సంపుటి : 12
సంచిక : 11
ఫిబ్రవరి : 2013

243

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : ముళ్లపూడి వెంకట రమణగారి 'కానుక' :: చిత్రకారుడు : బాపు (1963)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (అ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

అనగనగా ఒక మంచి కథ :: కానుక
- ముళ్లపూడి వెంకట రమణ 57

## కథలు

ఆహ్లాదకర కథ : మత్కుణాలూ - మల్లికార్జునరావూ
- 'మృదంగ' 26
ఆహ్లాదకర కథల పోటీలో బహుమతి పొందిన కథ
పుట్టినరోజు - యెన్నం ఉపేంద్ర 37
కథాపీఠం కథ : అమ్మోరి నవ్వు
- నండూరి శ్రీనివాస్ 40
గ్రహణం - పాండ్రంకి సుబ్రమణి 45
శేషారత్నం
- కర్లపాలెం హనుమంతరావు 62
మనోరథం - దర్భా లక్ష్మీ అన్నపూర్ణ 68
నేనింతే! - సౌమ్య నిట్టల 74
అడుగడుగున గుడి ఉంది
- పోలాప్రగడ జనార్ధనరావు 78

## సీరియల్ రచనలు

శత్రుదేవోభవ
- వసుంధర 11
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 86
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 89

## శీర్షికలు

ఉత్తర రచన 6
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 7
పజిలింగ్ పజిల్ - 243
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం
- వసుంధర 52

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు : బాపు

**వచ్చే సంచికలో .....**

**ప్రత్యేక రచన :: గురజాడ కథలు - కథనకౌశలం : డి. వెంకట్రామయ్య**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు

కవన శర్మ

అత్తలూరి నరసింహారావు

వసుంధర

కోడూరి శ్రీరామమూర్తి

కేతు విశ్వనాథరెడ్డి

డా. ఎన్. సురేంద్ర

వై. రాంబాబు & శాయి

డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**

3-6-136/6, స్ట్రీట్ నెం. 17

హిమయత్‌నగర్,

హైదరాబాద్-29

ఫోన్ : 040 - 40077558

మొబైల్ : 9848630702

*సంపాదకుడు*

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***


బుచ్చిలక్ష్మి గారు అన్నట్టు,
బంగారం కరిగించుకు పోయి లక్క ముద్దగా
మిగిలిపోయిన నాకు –
నలుగురు పరిపూర్ణమైన (తెలుగులో
పెర్ఫెక్ట్) మనుషులు – శ్రీరమణ, భరణి
బాలు, లక్ష్మి రూపొందించిన – అద్భుతమైన
అసామాన్యమైన, అనుపమానమైన సినిమాకావ్యం
'మిథునం' లో ఒకటే లోటు కనిపించింది –
నాతో బాటు రమణ గారు చూడలేకపోయారే
అని – బాపు 30.12.12

**243**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

ఉత్తరం రచన

# బీనాదేవీయం

బీనాదేవి



రచయిత్రి తెలియజేసిన అనారోగ్య కారణాల వలన

**'బీనాదేవీయం'**

ప్రచురణ ప్రస్తుతానికి ఆపివేయడమైనది. – సం॥

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. జనవరి, 2013 'రచన'లో ప్రచురింపబడిన –* **అంతర్మథనం : దీప్తి కనుపర్తి ; సభాపర్వం : అల్లూరి గౌరిలక్ష్మి–** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు త్వరలో పంపడం జరుగుతుంది.*

*– సంపాదకుడు*



ఒకరోజు ఏమైందంటే –

ఇంకా తెల్లవారలేదు. పట్టణాల్లో తూర్పు దిశ కనిపించే సావకాశం లేదు గాని, ఆ దిక్కున యింకా వెలుగు రేకలు తోచలేదనే చెప్పవచ్చును. రాత్రంతా పహరా కాసిన వీధిలోని విద్యుద్దీపాలు విశ్రాంతికోసమన్నట్టు మత్తుగా జోగు తున్నై. ఉషా సమయపు నిషాలో ఘనీభవించిన గాలి అటూ ఇటూ అశ్రద్ధగా కదలాడుతోంది. ఉదాసీనంగా ఉషోదయాల్ని చూస్తోంది ఆకాశంలోని ఒకే ఒక నక్షత్రం.

బాబ్జీ కళ్లు విప్పాడు. అతడికి పూర్తిగా మెలకువ రాలేదు. అయినా తనకి ఏ కారణం వల్లనో నిద్రా భంగమయిందని మాత్రం తెలుసుకున్నాడు. చెవులు రిక్కించి విన్నాడు. ఆ ధ్వని మళ్ళీ వినబడింది. స్నానాల గది వేపు నుండి వస్తు న్నట్టుగా తోచింది. 'కుక్క దూరిందేమో ఒకవేళ' అనుకున్నాడు. కాని జాగ్రత్తగా ఆ అరుపును మళ్ళీ విన్నాక అది సౌరమేయపు రోదన అనిపించలేదు. నిద్రమత్తు లోనే యిదొక నక్క అయివుంటుందని అనుకున్నాడు. 'కాలేజి హాస్టల్లోకి నక్క ఎలా వస్తుంది?' అనే అనుమానం అతడికి కలగలేదు. నిద్రార్తులు ప్రకృతి చేతనే కృపణులు కదా! కర్ర పుచ్చుకొని బాత్‌రూం వేపు నడిచాడు.

చప్పుడు మూల నించి వస్తున్నట్టనిపించింది. ఎదురుగా ఛీత్కారం చేసి కర్రని బలంకొద్దీ విసిరేసాడు. కర్ర ఆ జంతువుకి తగిలినట్టు దాఖలాగా




చప్పుడు కూడా వినిపించింది. క్షణంలో పాట కూడా ఆగిపోయింది.

"చంపావురా, వెధవాయ్!" అనేసింది ఆ నక్క.

ఒకవేళ 'పంచతంత్ర'మే అయి వుంటే, "ఎవరా వెధవాయ్? ఏమా కథ?" అని బాబ్జీ ఆ నక్కని ప్రశ్నించేవాడు. ఆ నక్క కూడా ఏదో నీతి కథను జవాబుగా చెప్పి వుండేది. కాని యిప్పుడలా జరగలేదు. పల్చని నైలాన్ పొరలాగా బాబ్జీని కప్పేసిన నిద్ర మైకం అనే మేలిముసుగు క్రిందికి జారిపోయింది. త్రాగుబోతుకి నిషా దిగిపోయినట్టు అతడి మనసులో ఒక్కసారిగా జ్ఞానజ్యోతి వెలిగింది. నక్కలు కాలేజి హాస్టల్లోకి రావడం సంభవమేమోగాని, అవి మనుష ల్లాగా మాటాడ్డం అసంభవమని గ్రహించాడు. పైగా కంఠాన్ని పోల్చుకున్నాడు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ఆహ్లాదకర కథ!

చిత్రకారుడు :

బాపు

(1962)



అనగనగా ఒక మంచి కథ...



చిత్రకారుడు : బాపు (1963)

# కానుక

**ముళ్ళపూడి వెంకటరమణ**

పాతిక సంవత్సరాలు శ్రమించి తయారు చేసిన వేణువును గోపన్న కృష్ణునికి పంపాడు. కృష్ణుడు ఆ మురళిని ఆప్యాయంగా వాయించాడు. కానీ అందులో సంగీతం ఎవరికీ వినబడలేదు. ఈ లీల ఏమిటో?

**పొ**ద్దు వాటారినప్పటి నుంచి మర్రిచెట్లలోంచి వూడలు వూడలుగా దిగజారుతున్న చీకటి, చెలమై చెరువై చెలరేగిన యమునై సముద్రమై భూమినంతా ముంచివేసింది. ఆకాశమెత్తున ముంచేసింది. రాధ కంటి కాటుకలా – కృష్ణుడి వంటి నలుపులా – కృష్ణుడి వంటి నలుపులా – నందుడి యింటి చల్లలా చిక్క బడింది.

చెట్టు కింద చీకటి మధ్య చితుకుల మంటలు కృష్ణుడి మీద ఎర్రపట్టు కండువాలా కదలాడుతున్నాయి. చీకటి చిక్కదనాన్ని,

చక్కదనాన్ని వెలుగెత్తి చాటుతున్నాయి. మంటలో ఊచ కాలుస్తున్న గోపన్న ముఖం మీద – అతని పక్కన చెల్లాచెదరుగా పడివున్న వేణువుల మీద – కొంచెం అవతలగా బొత్తి కట్టివున్న వెదుళ్ళ మీద వెలుగు నీడల భాషతో కావ్యాలు రాస్తున్నాయి.

ఇంక మూడు ఝాములు పోతే సప్తమి తెల్లవారుతుంది. కృష్ణుడి పుట్టినరోజు వచ్చేస్తుంది. పాతిక పండుగలవాడు గోపన్న ఆరంభించిన వేణు నిర్మాణం ఇంకా తెమలలేదు. రేపటికైనా సాధించి, తన వేణువును ఆయనకు సమర్పించాలి. రేపివ్వలేక పోతే ఇంక ఈ జన్మ కివ్వలేడు... వేళయిపోయింది.

“నాయనా, బువ్వ దినవే” అన్నాడు చిన్న గోపన్న వచ్చి.

గోపన్న కీమాట వినపడలేదు.

అతని హృదయం బృందావనిలో ఉంది. అక్కడకు కృష్ణుడు వస్తాడు. వచ్చే వేళయింది. అప్పుడే గోపికల అందెల రవళి వినిపిస్తోంది. గాజుల గలగలలు, నవ్వుల కిలకిలలు వినిపిస్తున్నాయి. ఇవతల వెదురు పొదలు సన్నగా ఈల వేస్తున్నాయి. ఈ ఉపశ్రుతులన్నిటినీ కలుపుకుని కొద్ది క్షణాలలో మోహన మురళీ రవళి వినవస్తోంది.

గోపన్న ఎన్ని యుగాలుగా అక్కడ చెట్ల మాటున కూర్చున్నాడో అతనికే తెలియదు. ఆకులలో ఆకై, పువ్వుల్లో పువ్వయి, ఇసుకలో రేణువై, యమునలో బిందువై స్తబ్ధంగా కూర్చుని కృష్ణ వంశీ నాదాన్ని హృదయంలో పోసుకున్నాడు. పరిశుద్ధమైన స్వరాలలో ఒకొక్క స్వరాన్ని మనసులో నిలుపుకుని దాని విశ్వరూపం దర్శించడానికి తపస్సు చేశాడు.

అదే మనసులో పదిలంగా దాచుకుని పరుగున తన కుటీరానికి వచ్చాడు. కొత్త వెదురు కోసి స్వరద్వారాలు వేసి, మనసులో స్వరాన్ని ఇందులో పలికించ బోయాడు.

ఆ స్వరం తన ఈ వేణువులో పలికితే ఇది కృష్ణయ్యకు కానుక ఇవ్వాలి. కాని అది పలకదు. పలికించాలని అతను ఎన్ని వేల వేణువులో చేశాడు.

తన ఉచ్ఛ్వాస నిశ్వాసాలన్నీ వేణువును శ్రుతి చేయడానికే ఉపయోగించాడు. జీవిత కాలమే తక్కువ. ఒక జీవితానికి లెక్కదేలే ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కొన్ని కోట్లు ఉంటాయి. వాటిని వృధా చేస్తే ఎలా? యమున ఒడ్డున పొదల మాటున దాగి కూర్చుని కృష్ణుడి మురళి విన్నప్పుడు అతను వూపిరి బిగబట్టుకునే కాలం గడిపేవాడు. అక్కడ పొదుపు చేసిన దానిని తన కొత్త వేణువును పూరించడానికి ఉపయోగించేవాడు. తీరా పూరించేవరకూ అది శ్రుతి శుద్ధంగా వినబడేది కాదు. పైగా జీరబోయేది. లోపలేవన్నా ఈనెలు లేచాయేమోనని గోపన్న ఎంతో శ్రద్ధగా లోపల కూడా నునుపు చేసేవాడు. ఇక పట్టుకు వెళదాం అని లేచేసరికి దాని గొంతుక జీర పోయేది.

గోపన్న పూర్వం ఎన్నో వేణువులు చేశాడు. తృప్తిగా వాయించాడు. బాగానే ఉందనుకున్నాడు కాని ఒక స్థాయి వచ్చాక అతనికొక ఊహ పోయింది. వేణువును కింద పెట్టి, సంగీతాన్ని ఊహించబోయాడు. ఊహించిన సంగీతాన్ని భావన చేసి, భావించిన దానిని అనుభవించి దర్శించే వరకు అతనికొక సత్యం తోచింది. సంగీతాన్ని అనుభూతికి తెచ్చుకోవడానికి జంత్రగాత్రాలను ఉపయేగించబోవడం అవివేకం. జలపాతాన్ని వెదురు గొట్టంలో ఇముడ్చడం పొరబాటు. సముద్రాన్ని పాల కడవలో ఇమడ్చడం తెలివితక్కువ... ఊహ కందే సంగీతంలో పాట కందేది శత సహస్రాంశం వుండదు.

ఊహ సాగిన కొద్దీ స్వరలత దిగంతాల వరకు వ్యాపించసాగింది. ఆకాశం వరకు వ్యాపించసాగింది. రోదసి అంతా నిండిపోసాగింది. క్రమంగా, ఓంకార జనితమైన స్వరార్ణవం తిరిగి ఓంకారమై భువన సమ్మోహనంగా, భీకరంగా, అద్భుతంగా ఎరుక పడసాగింది. శ్రుత సంగీతంలా ఇందులో అపశ్రుతులు లేవు. అపశబ్దాలు లేవు. అన్ని వేదాంతాలూ, అన్ని అసత్యాలూ అర్ధసత్యాలేనంటూ, తనలో భాగాలేనంటూ నిలచే అద్వైత సత్యంలా ఈ సంగీతంలో అపస్వరాలు కూడా అర్ధస్వరాల, పూర్ణ స్వరాల పక్కన నిలిచి, అందాలు సంతరించుకొని, అందంగా భాసించసాగాయి. ప్రతి అణువునా భగవంతుడున్నాడు, ప్రతి శబ్దంలోను సంగీతం ఉంది అన్న వాక్యాల తాత్పర్యం అతనికి ఎరుక పడింది. గోపన్న అర్భక దేహానికిది దుర్భరమైపోయింది. అతను ఊహించని సంగీతాన్ని అనుభవించడానికి శక్తి చాలలేదు... అవయవాలన్నీ విలవిల లాడేవి. హృదయం బద్దలయిపోయే స్థితికి వచ్చింది. అందం, ఆనందం దగ్గరగా వస్తే ఇంత దుర్నిరీక్ష్యాలై దుర్భరాలై ఉంటాయని అతను ఊహించుకోలేదు. ఇప్పుడు గ్రహించి కూడా తప్పించుకోలేడు.

అతన్ని ఆ స్థితి నుంచి ఐహిక స్థితికి తెచ్చి కాపాడినది – కృష్ణుడి మురళి... అది విన్న క్షణాన అతను ముగ్ధుడై పోయాడు. ఆ స్థితిలోనే మేలుకున్నాడు. తన ఊహకు అందినదానికన్న గొప్పదీ, ఆకళింపు చేసుకుని అనుభవించడానికి సులువైనదీ అతనికి ఆనాడే వినిపించింది. నాటి నుంచి ప్రతి నిత్యం కృష్ణుడు ఎక్కడికి వెళ్తే అక్కడికి వెళ్ళి, మురళి వినేవాడు. కొత్తల్లో కొన్నాళ్ళు గోపకాంతలు కంగారు పడ్డారు. తరవాత అతన్ని ఒక గోవుగా,

(మిగతా భాగం పత్రికలో చదవండి)

'కౌముది' (www.koumudi.net)వెబ్ మాసపత్రిక

మరియు

'రచన' మాసపత్రిక - సంయుక్త నిర్వహణలో

# కథల పోటీ - 2013

**బహుమతులు:** ***పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికీ రూ. 1500/-***

***అత్యుత్తమ కథ (ఒక కథకి) రూ. 5000/-***

**రచయిత/త్రులకి సూచనలు**

- కథాంశం ఏదైనా - కుటుంబ సంబంధాలకి, మానవీయ విలువలకి, నవ్యతకి, సృజనాత్మకతకీ పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితం కాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి.
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీ పత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **www.koumudi.net** లోనూ, 'రచన' మాసపత్రిక (మే 2013 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతికి ఎంపిక కాని కథలలో కొన్నింటిని సాధారణ ప్రచురణకు తీసుకోవడం జరుగుతుంది.
- బహుమతి పొందిన కథలు 'కౌముది' వెబ్ పత్రికలోను, రచన మాసపత్రికలోను ప్రచురించబడతాయి.

**పోటీ కథలు మాకు అందవలసిన చివరి తేది: ఫిబ్రవరి 28, 2013 ఫలితాల ప్రకటన: మే 1, 2013**

**మీ రచనలు పంపించాల్సిన చిరునామా:** **రచన మాసపత్రిక**

**1-9-286/2/P విద్యానగర్ , హైదరాబాదు 500 044**

లేదా

**KOUMUDI, 4251 Escudo Ct, DUBLIN, CA-94568,USA**
**Email: editor@koumudi.net**

సూచన: ఇ -మెయిల్లో పంపించే కథలు యూనికోడ్ ఫార్మాట్‌లో పంపించండి.

**తెలుగు కథా రచనకి ప్రోత్సాహం – ఉత్తమ కథలకి సముచిత పురస్కారం**





పూర్తిగా బాపుగారి దస్తూరీలో – రచయిత, వసుంధర, జంపాల చౌదరి గారల ముందుమాటలతో – 1/4 డెమీ సైజులో 42 పేజీలతో అతితక్కువ ధరకు లభ్యం!
'ఒకే ఒక్క మిథునం' పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు కొనాలి – ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి!
10 కాపీలూ ₹ 300/–లకే లభ్యం! ఎమ్.ఓ/మల్టీసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ₹ 300/– పంపితే, ఖర్చులు భరించి రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. **V.P.P. పద్ధతి లేదు!**
Cheque/DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad" and sent to : Vahini Book Trust, 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044